# కథ

## వాణిశ్రీ

రాహుల్ వెళ్లేసరికి కైలాష్ ఇంకా బెడ్ మీదనే ఉన్నాడు. నాలుగైదు రోజుల్నించి గడ్డం చేసుకోవడం లేదులా ఉంది బాగా మాసి ఉంది. రూమ్ గూడా నీట్‌గా లేదు. ఎక్కడ బట్టలు అక్కడే, సామాన్లు చిందరవందరగా ఉన్నాయి.

"ఏంట్రా జ్వరంగా ఉందా?" అడిగాడు రాహుల్.

"లేదు గానీ నీరసంగా ఉంది."

"ఆఫీసుకి వెళ్లడం లేదా?"

"లేదు. లీవ్ పెట్టాను."

"ఏంటి ప్రాబ్లమ్. జ్వరం లేకుండా నీరసం ఏమిటి? సమ్‌థింగ్ రాంగ్."

"పోయిన వారం హైఫీవర్ వచ్చి తగ్గింది. అప్పట్నుంచి ఏం బాగాలేదు. బాగా నీరసం. ఎటూ పోవాలనిపించడం లేదు. ఏమీ తినబుద్ధి కావడం లేదు" చెప్పాడు కైలాష్.




"డాక్టర్ దగ్గరికి వెళ్లావా?"

"లేదు. ఈవెనింగ్ వెళ్తాను"

"మరి నన్ను అర్జెంట్‌గా ఎందుకు రమ్మన్నావ్? ఈవెనింగ్ వచ్చేవాడిని. డాక్టర్ దగ్గరికి వెళ్లే వాళ్లం" అన్నాడు రాహుల్.

కైలాష్ మాట్లాడలేదు. రాహుల్ టైమ్ చూసుకున్నాడు.

"సరే! అర్జెంట్‌గా రమ్మన్నావెందుకు?"

కైలాష్ టీపాయ్ మీద ఉన్న సెల్‌ఫోన్ తీసి రాహుల్‌కి ఇచ్చాడు. అది పాతిక వేలు పెట్టి కొన్నాడు కైలాష్. ఇప్పుడు తనకి ఎందుకు ఇచ్చాడో అర్థం కాలేదు.

"ఇది నాకెందుకు?" ఆశ్చర్యపోతూ అడిగాడు రాహుల్.

"తీసుకో. నీకివ్వాలనిపించింది" పేలవంగా నవ్వాడు కైలాష్.

"అనిపించడం ఏమిటి? ఇంకో పీస్ కొన్నావా? దీని మీద మోజు తీరిపోయిందా?"

"అదేం లేదు"

"మరి?"

కైలాష్ మాట్లాడలేదు.

రాహుల్ రూమ్ అంతా కలియజూశాడు. ప్లాస్మా టీవీ కనిపించలేదు. బిగ్ స్క్రీన్‌లో సినిమాలు చూడాలని లక్షన్నర పోసి కొన్నాడు. ఇప్పుడది లేదు. ఏం చేశాడు?

"టీవీ ఏది?"

"గణేష్‌గాడికి ఇచ్చేశాను"

"అదేంట్రా? నువ్వెంతో మోజుపడి పది షాపులు తిరిగి కొన్నావు. గణేష్ గాడికి ఇవ్వడం ఏమిటి? వాడికి టీవీ ఉందిగా?" ఆశ్చర్యంతో అడిగాడు రాహుల్.

"ఉందిలే. అది పోర్టబుల్ సెట్టేగా! పాపం యాక్టింగ్ కోర్స్ చేస్తున్నాడు. డి.వి.డీల్లో సినిమాలు చూసి యాక్టింగ్ నేర్చుకుంటాడు కదా! వాడికి గైడ్‌గా ఉంటుందని ఇచ్చేశాను."

కైలాష్ ధోరణి చూసి మతిపోయింది రాహుల్‌కి. ఏమైంది వీడికి? ఏదైనా లవ్ ఎఫైర్ ఫెయిలై డిప్రెషన్‌లో పడలేదు కదా?

తనకి తెలిసి కైలాష్‌కి అటువంటి ఎఫైర్స్ లేవు.

"ఇంటి దగ్గర అంతా బాగున్నారా?" అడిగాడు రాహుల్.

తల ఊపాడు కైలాష్.

"సరే! ఈవినింగ్ వస్తాను. డాక్టర్ దగ్గరకి వెళ్దాం"

"ఎందుకులేరా! నువ్వు మళ్లీ అంత దూరం నుంచి రావడం. నేను వెళ్తానుగా!"

"ఏమోరా! నీ వ్యవహారం ఏదో తేడాగా ఉంది. సమ్‌థింగ్ ఈజ్ రాంగ్. నేను సిక్స్‌కి వచ్చేస్తాను"

రాహుల్ కైలాష్ అపార్ట్‌మెంట్ బైటకి వచ్చాడు. అది రాయల్ రెసిడెన్సీ, పోష్ అపార్ట్‌మెంట్. అందులో సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అద్దెకు తీసుకున్నాడు కైలాష్.

ఒంటరిగా ఉంటున్నాడు. రెంట్ షేర్ చేసుకోవచ్చని మరొకర్ని చేర్చుకోమని చెప్పినా వినలేదు.

అపార్ట్‌మెంట్ వాచ్‌మేన్ మల్లయ్య ఇస్త్రీ చేస్తూ కనిపించాడు.

"సార్! బాగున్నారా?" అని పలకరించాడు.

"ఆ.. బాగున్నాను. మీ పిల్లలంతా బాగున్నారా?"

"అంతా బాగున్నారు సార్. మీరీ మధ్య ఇటు రావడం లేదు" అని చేస్తున్న పని ఆపి దగ్గరికి వచ్చాడు.

"బిజీగా ఉన్నాలే.." అన్నాడు రాహుల్.

గేటు దగ్గర నిలబడ్డాడు. వాచ్‌మేన్ తనతో ఏదో చెప్పదల్చుకున్నాడని అర్థమైంది.

"ఏంటి మల్లయ్యా సంగతులు?" అడిగాడు రాహుల్.

"కైలాష్‌బాబు సంగతేం బాగా లేదు సార్!" ముఖమాట పడుతూ చెప్పాడు మల్లయ్య.

"ఏం? బాగా తాగుతున్నాడా?"

"తాగితే బాధ లేదు. అప్పుడప్పుడు అమ్మాయిలు వస్తున్నారు సార్!" అటూ ఇటూ చూస్తూ నెమ్మదిగా అన్నాడు మల్లయ్య.

"వాడు అమ్మాయిల్ని తెచ్చుకుంటుంటే ఈ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంటు, సెక్రటరీలు ఏం చేస్తున్నారు? పిలిచి మందలించవద్దా!" సీరియస్‌గా అన్నాడు రాహుల్.

"ఇక్కడ ఎవరి గొడవ వాళ్లదే. ఎవరి గురించి ఎవరూ పట్టించుకోరు సార్! పెళ్లి కావల్సిన బాబు కదా! ఆరోగ్యం ఏమైతది? మీరైనా చెప్పండి సార్!" అన్నాడు మల్లయ్య.

రాహుల్ తల ఊపి బయల్దేరాడు.

"ఆ వచ్చేవాళ్లని ఎవరు? ఏమిటి? ఎందుకొచ్చారు అని అడుగుతుంటే కాస్త భయం ఉంటుంది" అన్నాడు వెళ్తూ.

"అట్లా అడిగితే నేను చెడ్డోడిని కావాలి సార్!" అని నవ్వాడు వాచ్‌మేన్ మల్లయ్య.

* * *

"రాహుల్! వండర్‌గా ఉందే నువ్వు నా క్లినిక్‌కి రావడం?" నవ్వుతూ అన్నాడు సైకాలజిస్ట్ చక్రధర్.

"క్లినిక్‌కి వచ్చానంటే ఏదో ప్రాబ్లమ్ వెంటబెట్టుకుని వచ్చాననేగా అర్థం" అన్నాడు రాహుల్.

"ప్రాబ్లమా? నీకా? నేను నమ్మను. నీకేం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌వి. రెండు చేతులా సంపాదిస్తున్నావ్."

"రెండు చేతులు కాదు. ఒక్క చేత్తోనే"

"అదేం? కీబోర్డ్ రెండు చేతుల్తో ఆపరేట్ చెయ్యవా?"

"అదా!"

"అదే మరి"

"చక్రధర్! ప్రాబ్లమ్ నాకు కాదు. మా ఫ్రెండ్ కైలాష్‌ది"

"చెప్పు"

"కైలాష్ పీనాసి కాదు గానీ పొదుపుగా ఉంటాడు. తన అవసరాలకి ఎంత డబ్బయినా ఖర్చు పెడతాడు. ఇతరులకు ఏమాత్రం హెల్ప్ చేయడు. అటువంటి వాడు ఏమిటో వింతగా మారిపోయాడు. లక్షన్నర ఖరీదు చేసే ప్లాస్మా టీవీ ఒక ఫ్రెండ్‌కి ఇచ్చేశాడు. నన్ను ఫోన్ చేసి పిలిచి పాతికవేలు చేసే సెల్‌ఫోన్ పట్టుకుపొమ్మన్నాడు. మనిషి చాలా నీరసంగా కనిపిస్తున్నాడు. ఆకలి లేదంటాడు. ఆమధ్య వారం రోజులు జ్వరంతో బాధపడ్డాడు. పోనీ దాని ఎఫెక్ట్ వలన డల్‌గా కనిపిస్తున్నా, ఈ వస్తువులు ఉదారంగా ఇచ్చేయడం ఏమిటి? సమ్‌థింగ్ రాంగ్ అని నాకు అనిపిస్తుంది. డిప్రెషన్‌లో ఉన్నాడేమోనని అనుమానంగా ఉంది. అందుకే నీ దగ్గరకి వచ్చాను."

చక్రధర్ కాసేపు కళ్లు మూసుకుని ఏదో ఆలోచనలో పడ్డాడు. కైలాష్ గురించి మరికొన్ని విషయాలు అడిగి తెలుసుకున్నాడు.

"రాహుల్! అతను డిప్రెషన్‌లో ఉన్న మాట నిజమే! అతను తొందరలో ఆత్మహత్య చేసుకుంటాడు" చెప్పాడు చక్రధర్.

అదిరిపడ్డాడు రాహుల్.

"వాట్?"

"యస్ రాహుల్! అతని యాటిట్యూడ్ అలాగే ఉంది." చెప్పాడు చక్రధర్.

"వాడిని సేవ్ చేయడం ఎలా? నీ దగ్గరకి తీసుకు రానా?" అన్నాడు రాహుల్.

"సైకియాట్రిస్ట్ దగ్గరకి రావాలంటే మీ వాడు ఫీలవ్వొచ్చు. ముందు సంగతేమిటో కనుక్కో! ఎందుకో భయపడుతున్నాడనిపిస్తోంది. రెండు పెగ్గులు మందు పట్టించు. అన్నీ కక్కుతాడు" నవ్వుతూ అన్నాడు చక్రధర్.

"సరే! మళ్లీ కలుస్తాను" అన్నాడు రాహుల్ వెళ్లడానికి లేస్తూ.

* * *

రెండు పెగ్గులు పూర్తయిన తర్వాత అడిగాడు రాహుల్.

"ఎందుకు భయపడుతున్నావ్? ఏం జరిగింది?"


కైలాష్ తలెత్తి రాహుల్ ముఖంలోకి చూశాడు. తర్వాత తల వంచుకున్నాడు.

"రాహుల్ ! నాకు ఎయిడ్స్ వచ్చిందేమోనని భయంగా ఉంది"

## ఛార్మి డిమాండ్

గ్లామరస్ స్టార్ ఛార్మికి *2007* వెళ్తూ వెళ్తూ అదృష్టాన్ని అందించింది. ఆమె నటించిన 'మంత్ర' సినిమా విజయం సాధించడంతో నిర్మాతల దృష్టి ఇప్పుడు ఛార్మిపై పడిందిట. ఆమెతో సినిమాలు తీయాలని ఉత్సాహం కనబరుస్తున్నారు. అయితే దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందంగా డిమాండ్ వచ్చినప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలి కదా! అందుకే ఛార్మి ఇప్పుడు తన పారితోషికాన్ని అమాంతం పెంచేసిందిట. దాదాపు అరకోటి వరకూ డిమాండ్ చేస్తున్నట్టు సినీ వర్గాల టాక్.






కైలాష్ పెదవులు భయంతో వణుకుతున్నాయి. ముఖం నల్లబడింది. కళ్లు ఆందోళనతో చూస్తున్నాయి.

రాహుల్ నిట్టూర్చాడు.

"విచ్చలవిడి శృంగారం చేసేవాడికి ఎయిడ్స్ రాక ఏం చేస్తుంది? అంగడిబొమ్మలంతా అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తారు కానీ మేడిపళ్లు. అన్నీ తెలిసిన వాడివి ఊబిలో పడ్డావు." అన్నాడు రాహుల్.

కైలాష్ మౌనంగా శూన్యంలోకి చూస్తున్నాడు.

"రాహుల్! నాకు చచ్చిపోవాలని ఉంది" వణుకుతున్న కంఠంతో అన్నాడు.

"ఏడ్చావ్‌గానీ డాక్టర్ దగ్గరికెళ్లావా? హెచ్.ఐ.వి. టెస్ట్ చేయించావా?" అడిగాడు రాహుల్.

కైలాష్ తల అడ్డంగా ఊపాడు.

"అంతా నువ్వే ఊహించుకుంటున్నావన్నమాట. భలే వాడివి. రేపు మార్నింగ్ వస్తాను. హాస్పిటల్‌కి వెళ్దాం. పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని హాయిగా నిద్రపో" అన్నాడు రాహుల్.

కైలాష్ తల ఊపాడు.

మర్నాడు కైలాష్‌ని డయాగ్నిస్ట్ లాబ్‌కి తీసుకెళ్లాడు రాహుల్. అక్కడ హెచ్.ఐ.వి. టెస్ట్ చేయించాడు.

రెండు రోజుల తర్వాత ముఖం వ్రేలాడేసుకుని కైలాష్ దగ్గరకి వచ్చాడు రాహుల్.

"సారీరా! హెచ్.ఐ.వి. పాజిటివ్ వచ్చింది" అన్నాడు రాహుల్.

కైలాష్‌కి దుఃఖం ముంచుకొచ్చింది.

"నాకు తెలుసురా! నేను చచ్చిపోతాను. నేనీ టెన్షన్ భరించలేను" అని ఏడ్చాడు.

"టెన్షన్ ఎందుకురా! హెచ్.ఐ.వి. బిగినింగ్ స్టేజిలో ఉందట. క్యూర్ అవుతుందట. ఐతే మనం కేరళ వెళ్లాలి. అక్కడ ఆయుర్వేదంలో ఖచ్చితంగా మందులున్నాయంట. నువ్వు భయపడకుండా ఉండు. నాకు నమ్మకం ఉంది. నీకు నయమవుతుంది." అన్నాడు రాహుల్.

కైలాష్ మాత్రం డీలా పడిపోయాడు. రాహుల్ బలవంతం చేసి కైలాష్‌ని తీసుకుని కేరళ వెళ్లాడు. పదిహేను రోజులు అక్కడే ఉండి ట్రీట్‌మెంట్ ఇప్పించాడు. వచ్చేటప్పుడు నెల రోజులకు సరిపడా మందులు ఇచ్చారు. ఆయుర్వేదంలో ఏ జబ్బుకైనా మందులున్నాయి. నలభై రోజులు మందులు తీసుకుంటే నయమవుతాయి. అయితే జబ్బు ముదిరిపోకుండా బిగినింగ్ స్టేజిలో ఉండాలని చెప్పారు. కైలాష్‌కి తప్పకుండా నయమవుతుందని భరోసా ఇచ్చారు.

కైలాష్‌లో కూడా మార్పు కనిపించింది. నీరసం లేదన్నాడు. మామూలుగానే ఫీలవుతున్నానన్నాడు. రోజూ వాకింగ్, యోగా చేస్తూ మందులు తింటున్నాడు.

నెల రోజులు గడిచాయి. రాహుల్ తనకి అర్జెంట్ పని ఉందనీ లాబ్‌లో హెచ్.ఐ.వి. టెస్ట్ చేయించుకోమనీ కైలాష్‌కి ఫోన్ చేశాడు.

మూడు రోజుల తర్వాత కైలాష్ ఫోన్ చేశాడు.

"రాహుల్! హెచ్.ఐ.వి. నెగటివ్ వచ్చింది. ఐ యామ్ రియల్లీ హేపీ" అన్నాడు కైలాష్.

"వెరీగుడ్. కేరళ మందు పనిచేసిందన్నమాట. కైలాష్ బీకేర్‌ఫుల్. ఇక ముందు పిచ్చి పనులు చేయకు" హెచ్చరించాడు రాహుల్.

"అమ్మో! ఇంకానా! జన్మలో ఎవరి ముఖం చూడను" అన్నాడు కైలాష్.

* * *

సైకాలజిస్ట్ చక్రధర్ క్లినిక్‌కి వెళ్లాడు రాహుల్.

"చక్రధర్! నువ్వు చెప్పినట్లే జరిగింది. కైలాష్ హేపీగా ఉన్నాడు. ఇక ముందు పిచ్చి పనులు చేయనని చెంపలు వాయించుకున్నాడు" అన్నాడు.

"గుడ్"

"నీ గైడెన్స్ ప్రకారం వాడికి హెచ్.ఐ.వి. నెగెటివ్ ఉన్నా పాజిటివ్ అని ట్రీట్‌మెంట్ ఇప్పించడం జరిగింది. నలభై రోజులు భయం భయంగా మందులు తిన్నాడు. తనకి జబ్బు లేదనీ తగ్గిపోయిందనీ నమ్ముతున్నాడు" అన్నాడు రాహుల్.

"మనిషికి భయం లేకపోవడమే అన్ని అనర్థాలకి మూలం. ఒకసారి జబ్బు వచ్చింది. తర్వాత తగ్గింది అనే భ్రమలో జీవితాంతం విచ్చలవిడి శృంగారానికి భయపడుతుంటారు. ఇక మీ వాడికి తిరుగులేదు. తొందర్లో పెళ్లిచేసుకోమని చెప్పు" అని నవ్వాడు చక్రధర్.

"యస్. వాడి పేరెంట్స్‌ని కలిసి వెంటనే పెళ్లి చేయమని చెప్పాలి." అన్నాడు రాహుల్ నవ్వుతూ.

☆

## పెళ్లికొడుకవుతున్న సిద్ధార్థ

గత కొంతకాలంగా వినిపిస్తున్న వార్తలు త్వరలోనే నిజంగా కాబోతున్నాయి. సౌత్ హీరో సిద్ధార్థ-బాలీవుడ్ భామ సోహా ఆలీఖాన్‌ల ప్రేమాయణం ఇప్పుడు పెళ్లిగా మారబోతోంది. సిద్ధార్థను తమ కూతురికిచ్చి పెళ్లిచేయాలని ఆమె తల్లిదండ్రులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాదు, సోహా అన్న సైఫ్ ఆలీఖాన్ కూడా తెగ ఆసక్తి కనబరుస్తున్నాట్ట సిద్ధార్థని తన బావగా చేసుకోడానికి. ఇక సిద్ధార్థ ఇంటివారు కూడా ఈ పెళ్లికి ఓకే అంటున్నట్టు వార్తలు. విశేషం ఏంటంటే- సోహాకి ఇది మొదటి పెళ్లే అయితే సిద్ధార్థకి మాత్రం రెండవ పెళ్లి. మేఘన అనే అతని చిన్ననాటి ఫ్రెండ్‌ని పెళ్లాడి గత ఏడాదే విడాకులు తీసుకున్నాడు సిద్ధార్థ.

